క్లుప్తంగా

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ



బాన్సువాడ: పట్టణంలో శనివారం కామారెడ్డి జిల్లా పీఆర్టీయూ డైరీని సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు కుషాల్, రాష్ట్ర, జిల్లా బాధ్యులు లక్క నరహరి, పురుషోత్తం, విఠల్‌యాదవ్, నర్వ శ్రీనివాస్, రామకృష్ణ, మంద ప్రవీణ్, దాసరి రవీందర్ తదితరులు ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత



భిక్కనూరు: మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహిళ లక్ష్మి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. శనివారం ఆమెకు వైద్య చికిత్స కోసం రూ.1,50,000 ఎల్‌వోసీని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ మంజూరు చేయించి, అందజేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, నేతలు బల్యాల సుదర్శన్, నీల అంజయ్య, వెంకటేశ్, గాలిరెడ్డి, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'డబుల్' ఇళ్ల పంపిణీ



ఎల్లారెడ్డి: పట్టణంలో ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. డబుల్ బెడ్‌రూంలను శనివారం వారు పరిశీలించారు. పేదల సొంతింటి కల నెరవేరబోతుందని అన్నారు. నాయకులు నునుగొండ శ్రీనివాస్, విద్యాసాగర్, పీఆర్‌డీఈ గిరిధర్ తదితరులున్నారు.

'రాజయోగాతో ప్రయోజనం'



కామారెడ్డి అర్బన్: సులభమైన రాజయోగా ధ్యానంతో ఏకాగ్రత సాధించవచ్చని, నిత్య జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు శివలీల, జయ దీదీలు అన్నారు. కామారెడ్డి ఓంశాంతి కేంద్రంలో శనివారం రాజయోగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజయోగా ప్రయోజనాలను వివరించారు. విశాఖపట్నం, హైదరాబాద్‌లకు చెందిన సీనియర్ రాజయోగా టీచర్లు, బ్రహ్మకుమారీలు సుమలత, గంగలత, సంతోషిణి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



రాజంపేట: మహిళా సంఘాలలో నూతనంగా సభ్యత్వం పొందిన మహిళలు స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ఐకేపీ ఏపీఎం సాయిలు అన్నారు. మండల మహిళా సంఘ భవనంలో శనివారం అధ్యక్షురాలు సూతారి లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా 252 మంది సభ్యులుగా చేరినట్లు తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.సీసీలు శ్రీనివాస్, సాయిలు, భాగయ్య, స్వామి అకౌంటెంట్ ప్రశాంతి పాల్గొన్నారు.

పేదలందరికీ ప్రభుత్వ పథకాలు చేరుతాయి



బీబీపేట: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి అందుతాయని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుతారి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నూతనంగా ప్రారంభిస్తున్న నాలుగు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగలేదని కావాలనే బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, నాయకులు భూమాగౌడ్, సత్తయ్య, రమేష్, మహేష్, స్వామి, మల్లేష్, అరుణ్, తదితరులు ఉన్నారు.



బాన్సువాడలో జాతీయ ఓటర్ దినోత్సవంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి



బీబీపేటలో ర్యాలీ తీస్తున్న అధికారులు, విద్యార్థులు



నస్రుల్లాబాద్‌లో..



తాటిచెట్టు గడ్డ తండా పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న విద్యార్థులు



గిద్ద ప్రభుత్వ పాఠశాలలో..

ఓటు వజ్రాయుధం లాంటిది



తాడ్వాయి మండల కేంద్రంలో..



ఎల్లారెడ్డిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, పౌరులకు ఓటు వజ్రాయుధం లాంటిదని అధికారులు అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అలాగే పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. పలు పాఠశాలలు, కళాశాలల్లో మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. సీనియర్ సిటిజన్ ఓటర్లను శాలువాతో సన్మానించారు. వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి వివరించారు. 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్క పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.



భిక్కనూరులో..



రాజంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద..



మాచారెడ్డి మండలం సోమార్‌పేట్ గ్రామంలో..



లింగంపేటలో..



బోర్లంలో..



పిట్లంలో..



బిచ్కుందలో..



దోమకొండలో..



పేట్‌సంగెం ఉన్నత పాఠశాలలో..

ఆధ్యాత్మికం

పండరీపూర్‌కు పాదయాత్ర



పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండంలోని బేగంపూర్ గ్రామ ప్రజలు శనివారం మహారాష్ట్రలోని పండరీపూర్ విఠోబా ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. అంతకుముందు గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

శివాలయంలో పూజలు



కామారెడ్డి రూరల్: దేవునిపల్లి శివాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. గ్రామానికి చెందిన ద్యావరి నరేష్ లత, సోమన్నగారి ఈశ్వర్‌ల ఆధ్వర్యంలో శివస్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.

వేంకటేశ్వరాలయంలో..



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలకేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అలాగే భక్తిపాటలు పాడుతూ పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

చుక్కాపూర్‌లో జడ్జి దంపతుల పూజలు



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సుమలత దంపతులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది వారిని సన్మానించి, తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రావు, అర్చకులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలి



కామారెడ్డి టౌన్: రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ గ్రామం నుంచి పోటీ చేసి, విజయాలు సాధించేలా కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ నాయకులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్ అశ్వర్, ఈసీ మెంబర్ గంగాధర్, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి జగన్, నిర్మల్ కన్వీనర్ లక్ష్మీయాదవ్, జిల్లా అధ్యక్షుడు హరిలాల్‌నాయక్, ఉపాధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకోం
- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్(జుక్కల్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుకెళ్లాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. సంక్షేమ ఫలాలను గడపగడపకు తీసుకువెళ్లి, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవ్వాలన్నారు. మహమ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలాల్లో శనివారం ఆయన పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, మహమ్మద్‌నగర్‌లో కాంగ్రెస్ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేశామన్నారు. రైతుభరోసా, ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందిస్తున్నామన్నారు. మహమ్మద్ నగర్ మండలకేంద్రంలో అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తామన్నారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునే ప్రసక్తి ఉండదని హెచ్చరించారు. పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ పటేల్, మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, లోక్యనాయక్, నాగభూషణంగౌడ్, రమేష్‌యాదవ్, సవాయిసింగ్, కాలిక్, ప్రజాపండరి, లక్ష్మయ్య, సంతోష్ రాథోడ్, రాజు ఉన్నారు.

ఎల్లారెడ్డిని అభివృద్ధి పథంలో నడిపిస్తా



ఎల్లారెడ్డిలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



లింగంపేటలో కల్వర్టు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు
- అభివృద్ధి పనుల పరిశీలన

ఎల్లారెడ్డి/ఎల్లారెడ్డిరూరల్/లింగంపేట/గాంధారి: ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిలోని 7, 8, 12 వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శనివారం ఆయన భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పేదల సొంతింటి కల నేడు తీరనుందన్నారు. అనంతరం ఎల్లారెడ్డిలో మున్సిపల్ నిధులతో చేపట్టిన బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరలోనే బస్టాండ్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అలాగే లింగంపేటలో ఇటీవల నిర్మించిన కల్వర్టులు, సీసీ రోడ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరిగిన తీరును స్థానిక మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. గాంధారి మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, ఏఎంసీ చైర్మన్ రజితారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, కౌన్సిలర్లు భూదేవి, నీలకంఠం, బాలమణి, నాయకులు సాయిబాబా, వినోద్‌గౌడ్, విద్యాసాగర్, ఆరీఫ్, గఫార్, షెకావత్, ఇంతియాజ్, జొన్నల రాజు, మోహిద్, రఫీయోద్దీన్, అట్టెం శ్రీనివాస్, పీర్‌సింగ్, సక్రునాయక్, ఏదుల్, రాయిని సాయిలు, సాయికుమార్, ఎల్లమయ్య, విఠల్, రాజు, సంతోష్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో శనివారం మున్సిపల్ నిధులు రూ. 25లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ప్రారంభించారు. కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పాత శివకృష్ణమూర్తి, కాలనీవాసులు గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, సబ్బని కృష్ణహరి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

బొల్లారంలో రోడ్డు పనులు..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని బొల్లారంలో శనివారం సీసీ రోడ్డు పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. పార్టీ ప్రతినిధులు చంద్రకళ, అనంతరాజు, ప్రభుగౌడ్, ఉస్మాన్, ధర్మవీర్, రమేష్, సాయిలు, పండరి పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం ఎన్నిక

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అనంతరావు(మెదక్), గౌరవ అధ్యక్షుడిగా శంకర్(కరీంనగర్), ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి (తుఫ్రాన్), కోశాధికారిగా శ్రీనివాస్(కరీంనగర్), ఉపాధ్యక్షులుగా శంకర్(కరీంనగర్), బస్వన్న(బీదర్), రాంలింగం(కామారెడ్డి), సలహాదారులుగా ఈశ్వర్ రెడ్డి(ఆదిలాబాద్), సత్యవత్(ఆదిలాబాద్), మల్లేష్(ఆదిలాబాద్) ఎన్నికయ్యారు. నాయకులు మద్ది మహేందర్‌రెడ్డి, మేకల రాజు, ముదాం నర్సింలు, సంజీవులు, రాఘవరెడ్డి, బాలకిషన్‌రావు పాల్గొన్నారు.

నర్వ కాంగ్రెస్ కమిటీ..



నర్వ గ్రామ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్ మండలంలోని నర్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా శిరిగిరి శివ, ఉపాధ్యక్షుడిగా చాకలి డాకయ్య, కార్యదర్శిగా ఎర్రొల్ల మురళి, ప్రధాన కార్యదర్శిగా కాశీనాథ్ ఎన్నికయ్యారు. మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, గున్కుల్ వైస్ చైర్మన్ నర్సింలు, నాయకులు రమేష్‌యాదవ్, లోక్యానాయక్, నాగభూషణం గౌడ్, కాలిక్ తదితరులు ఉన్నారు.


సంక్షిప్తం

ఎల్లమ్మ కల్యాణోత్సవానికి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో రేణుకాదేవి ఎల్లమ్మ కల్యాణోత్సవానికి రావాలని మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్‌కు గౌడసంఘం ప్రతినిధులు శనివారం ఆహ్వానపత్రం అందజేశారు. ఫిబ్రవరి 4న గ్రామంలో రేణుకాదేవి ఎల్లమ్మ–జమదగ్నిల కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ నేతలు ద్యావర సాయిరెడ్డి, చిన్న నర్సారెడ్డి, పైడి నరేందర్‌రెడ్డి, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల పంపిణీ



భిక్కనూరు: మండలంలోని కాచాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం గ్రామానికి చెందిన కామినేని మధుకర్‌రెడ్డి తన తల్లి జయమ్మ జ్ఞాపకార్థం క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. మధుకర్‌రెడ్డిని ఉపాధ్యాయులు అభినందించారు.

అర్హులైన వారికే సంక్షేమ పథకాలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల భాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు నమ్మవద్దన్నారు. పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం నూతన పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

నేడు ర్యాగట్లపల్లిలో నాలుగు పథకాల ప్రారంభం

భిక్కనూరు: మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామంలో ఆదివారం నాలుగు పథకాలను ప్రారంభించనున్నట్లు తహసీల్దార్ శివప్రసాద్ అన్నారు. ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రారంభిస్తున్నట్లు వివరించారు.

మాజీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి నివాళి



ఎల్లారెడ్డి: పట్టణంలో శనివారం దివంగత మాజీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా, వినోద్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

సీఎంకు డీఎస్పీ నాయకుడి లేఖ



తాడ్వాయి(ఎల్లారెడ్డి): తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ధర్మసమాజ్‌పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ శనివారం సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తరం రాసి పంపాడు. రిపబ్లిక్‌డే సందర్భంగా జాతీయ జెండా వద్ద అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు విద్యా సంస్థల్లో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించేలా ఆదేశించాలని కోరుతున్నామన్నారు. ఉత్తరాన్ని తాడ్వాయిలోని పోస్టుబాక్స్‌లో వేశారు.

బాలికకు రక్తదానం

కామారెడ్డి అర్బన్: రక్తహీనతతో బాధపడుతున్న బాలికకు శనివారం ప్రయివేట్ కళాశాలల సంఘం డివిజన్ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్ ఓ పాజిటివ్ రక్తం దానం చేశారు. నరేందర్‌గౌడ్ గతంలోనూ అత్యవసర పరిస్థితుల్లో మానవత్వంతో రక్తం దానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని రెడ్‌క్రాస్ సొసైటీ సమన్వయకర్త బాలు అభినందించారు.

బీటీ రోడ్డు పనుల పరిశీలన



దోమకొండ: మండలంలోని గొట్టుముక్కల గ్రామం నుంచి భిక్కనూరు మండలం లక్ష్మీదేవునిపల్లి మీదుగా భిక్కనూరు వరకు జరుగుతున్న బీటీరోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. అర్ధంతరంగా నిలిచిన పనులను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారన్నారు. తీగల తిర్మల్‌గౌడ్, అనంతరెడ్డి, సీతారాం, మధు, గోపాల్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



కామారెడ్డి రూరల్: కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకమైన ధర్మగోని లక్ష్మీ రాజాగౌడ్, వైస్ చైర్మన్ బ్రహ్మానందరెడ్డిలను శనివారం పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. నాయకులు భూమాగౌడ్, చంద్రాగౌడ్, నాగరాజ్ గౌడ్, రమేష్ గౌడ్ ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డిలో గతంలో ఓ వ్యక్తి సెల్‌ఫోన్ పోగొట్టుకోగా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు ఫోన్‌ను రికవరీ చేశారు. శనివారం బాధితుడు జాదవ్ గణేష్‌కు ఫోన్‌ను అప్పగించినట్లు ఎస్సై మహేష్ శనివారం తెలిపారు.

ఎమ్మార్పీఎస్ సన్నాహక సభకు తరలిన నేతలు



భిక్కనూరు/ఎల్లారెడ్డిరూరల్/లింగంపేట: హైదరాబాద్‌లో వచ్చే నెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 'లక్ష డప్పులు–వెయ్యి గొంతుల' మహాసభ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మహా సభ విజయవంతం కోసం నిజామాబాద్‌లో శనివారం ఎమ్మార్పీఎస్ సన్నాహక సభ నిర్వహించారు. ఈసందర్భంగా భిక్కనూరు, ఎల్లారెడ్డి, లింగంపేట సహా పలు మండలాల నుంచి ఎమ్మార్పీఎస్ నేతలు సన్నాహక సభకు భారీగా తరలివెళ్లారు.